## TDFUSA అట్లాంటా సహకారంతో పరమల ప్రభుత్వ స్కూల్ ప్రారంభం

**సికింద్రాబాద్, డిసెంబర్ 21 ( సిద్దిపేట పవర్ ):**



తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (TDF) యూఎస్ఏ అట్లాంటా చాప్టర్ సౌజన్యంతో కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరమల గ్రామంలో నూతన ప్రభుత్వ పాఠశాల భవనం, అదనపు క్లాస్‌రూమ్స్‌ను ప్రారంభించారు. టిడిఎఫ్-మన తెలంగాణ బడి ప్రాజెక్టు లో భాగంగా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అందించిన ఆర్థిక సహాయంతో ఈ నిర్మాణాలు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని మారుమూల గ్రామమైన పరమలలో విద్యాభివృద్ధికి దోహదపడేలా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా, గ్రామ ప్రజలు మరియు ఉపాధ్యాయులు హర్షాతిరేకాలతో స్వాగతిస్తూ, టిడిఎఫ్ సేవలను కొనియాడారు.

## నూతన సర్పంచ్ ను సన్మానించిన యువకులు

**చేర్యాల, డిసెంబర్ 21 (సిద్దిపేట పవర్)**



చేర్యాల మండలం కాషగుడిసెలు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ప్రజల చేత ఎన్నుకోబడిన షేక్ ఆసియా బేగం అఖిల్ ను ఆకునూరు గ్రామానికి చెందిన యువకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామాన్ని అభివృద్ధి దిశగా అడుగులేపియ్యాలి అని వారు సర్పంచ్ ఆసియా అఖిల ను విజ్ఞప్తి చేశారు..ఈ సందర్భంగా అఖిల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు..సన్మానించిన వారిలో ముచ్చల కృష్ణ, మీనుగు హరీష్, గుండెల్లి హరీష్, పెద్దముత్తని శేఖర్, ఎర్రోళ్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాలు చేపట్టలేదు..

- **న్యూ బోయిగూడ బస్తీవాసులు**

**సికింద్రాబాద్, డిసెంబర్ 21 ( సిద్దిపేట పవర్ ):**



జీహెచ్ఎమ్సీ బేగంపేట సర్కిల్-30 పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ న్యూబోయిగూడలోని ఉప్పలమ్మ దేవాలయం పక్కన ఉన్న ప్రభుత్వ రహదారిపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగడం లేదని పలువురు బస్తీవాసులు పేర్కొన్నారు. 6-5-144 నంబర్ గల ఇంటి రెనోవేషన్ పనులు పూర్తిగా రిజిస్ట్రేషన్ పట్టా ఉన్న స్థల పరిధిలోనే జరుగుతున్నాయని జీబీ సాయికృష్ణ వెల్లడించారు. ఇటీవల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ స్వయంగా బస్తీలో పర్యటించి, టౌన్ ప్లానింగ్ అధికారుల సమక్షంలో ఈ అంశాన్ని పరిశీలించాకే, సమస్య పరిష్కారమైందని అన్నారు. ఇందులో ఎలాంటి ఆక్రమణలు లేవని టౌన్ ప్లానింగ్ అధికారులు స్థల పరిశీలన జరిపి, స్పష్టం చేశారని పేర్కొన్నారు.

## ఎన్నికైన వారు మాత్రమే పదవి కి అర్హులు



- **కొమురవెల్లి 4 వార్డు సభ్యులు గజ్జె వెంకటేష్**

**కొమురవెల్లి, డిసెంబర్ 21 (సిద్దిపేట పవర్)**

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు మాత్రమే పదవి ప్రమాణ స్వీకారానికి, ప్రజా పాలనకి అర్హులు అని కొమురవెల్లి గ్రామ 4 వ వార్డు సభ్యాలు గజ్జె వెంకటేష్ తెలిపారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ఎవరైతే ఎన్నుకోబడుతారో వారికి మాత్రమే అన్ని అధికారాలు ఉంటాయి అని, అంతే కాకుండా వారి కుటుంబ సభ్యులు అధికారం చెలాయిస్తాం అంటే, గ్రామపంచాయతీ పాలనాధికారులు చర్యలు తీసుకుంటారు అని గజ్జె వెంకటేష్ గుర్తు చేశారు..

## కాంగ్రెస్ హయాంలోనే క్రీడలకు అధిక ప్రాధాన్యత

- **సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ఆదం సంతోష్‌కుమార్**

**సికింద్రాబాద్, డిసెంబర్ 21 ( సిద్దిపేట పవర్ ) :**



తెలంగాణలో క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంఛార్జి ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. చిలకలగూడ జీహెచ్ఎంసీ పార్కులో షటిల్ బాడ్మింటన్‌కోర్టులను ఆయన ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని నగరానికి తీసుకువచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి క్రీడావసతులు, సౌకర్యాలను కల్పించేందుకు,వర్ధమాన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు, కాంక్రిట్ జంగిల్‌గా మారిన నగరంలో క్రీడమైదానాల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. 70 ఏళ్ల వయోవృద్ధులు మొదలుకొని చిన్నారులు, యువత, విద్యార్థులు, మహిళలు గత కొన్నేళ్లుగా చిలకలగూడ పార్కులో షటిల్ బాడ్మింటన్ ఆడుతుండగా, కొంతమంది ఓర్వలేనితనంతో అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేయడం తగదన్నారు. క్రీడల అభివృద్ధికి సంబంధిత అధికారులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కొంతమంది వ్యక్తులు గత ఏడాది కాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విన్నవించుకున్న వెంటనే స్పందించి, అధికారులతో చర్చించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, రెండు షటిల్ బాడ్మింటన్ కోర్టులను అందుబాటులోకి తెచ్చిన ఆదం సంతోష్ కుమార్‌కు స్థానిక ప్రజలతోపాటు చిలకలగూడ పార్కు వాకర్స్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ, సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు క్రీడకారులు ఆదం సంతోష్‌కుమార్‌కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలంధర్‌రెడ్డి, అనీల్, శిల్పచారి, గుంటి కృష్ణ, వహిదుద్దీన్, జగదీశ్వరరావు, అమర్నాధ్, రవిశంకర్, వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు బాలరాజు, అనీల్‌బెన్‌హర్, రఘునందన్, రాజీవ్, ఉమాకాంత్, చంద్రశేఖర్, ఎస్ఎన్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, రాంబాబు, మున్నాబాయ్, రమాదేవి, మేరీ, నస్రీన్, సౌజన్య, ఉషాలతోపాటు పలువురు క్రీడాకారులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శివప్పను పరామర్శించిన పలువురు నేతలు

**సిద్దిపేట డిసెంబర్ 21**



మాజీమున్సిపల్‌వైస్‌చైర్మన్‌పిసిసిమాజీసభ్యుడు నరుకుల శివప్ప తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విదితమే. ఆదివారం శివప్ప కుటుంబాన్ని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్ కుటుంబ సభ్యులు ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమంతరెడ్డి , పిసిసి సభ్యులు ముద్దుల సోమేశ్వర్ రెడ్డి.. సీనియర్ కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి,రాజ్ బహదూర్ రెడ్డి,మన కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,మెరుగు రాజు, వంగరి నాగరాజు,చొప్పదండి చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రప్ప నాగభూషణం తిప్పారం సర్పంచ్ భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.





## పోలీసుల ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం

- **యువత మత్తు పదార్థాలకు, సైబర్ నేరగాళ్ల కు దూరంగా ఉండాలి**
- **కార్యక్రమంలో పాల్గొన్న S I నవీన్, కళా బృందం కళాకారాలు**

**చేర్యాల, డిసెంబర్ 21 (సిద్దిపేట పవర్)**




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని, అలాగే ప్రజలందరు సైబర్ నేరాల మీద అవగాహన కలిగి ఉండాలి అని చేర్యాల మండల SI నవీన్ తెలిపారు..మండలంలోని ఆకునూరు గ్రామంలో జరిగిన కనువిప్పు కార్యక్రమం లో పాల్గొని గ్రామ ప్రజలకు సమాజంలో జరిగే అన్ని మోసాలపై అవగాహన కలిగించారు..తరువాత సాంస్కృతిక కళాకారులు పాటల ద్వారా సైబర్ క్రైమ్ లు, మత్తు పదార్థాలు, డ్రంకెన్ డ్రైవ్ లపై గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు.. కార్యక్రమంలో పోలీసు అధికారులు, పిన్నింటి రత్నం కళాకారుల బృందం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## సర్పంచ్ గా గెలిచిన నక్కీర్త గోపాల్ కు సన్మానం

**గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి డిసెంబర్ :21**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల లో గజ్వేల్ మండలం బెజుగామ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నక్కీర్త గోపాల్ ఎన్నికైనందున గ్రామ మున్నూరు కాపు సంక్షేమ సంఘం తరుపున సన్మానం చేసినారు ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తో పాటు మన కుల సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తానని గ్రామములోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని రాజకీయాలకు అతీతంగా నాకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు ఈ గెలుపు నా బాధ్యతను మరింత పెంచిందని అన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యులు బాదే నర్సింలు, పోరెడ్డి శ్రీనివాసు, ఆకుల శ్రీనివాస్, నక్కీర్త శ్యాం కుమార్,నరేష్,నవీన్ కుమార్, శివకుమార్,సాయి,స్వామి,నగేష్, కృష్ణ,శ్రీనివాస్,గంధం రాజు, పోరెడ్డి వెంకటేష్,గొల్లపల్లి విజయకుమార్,వేణుగోపాల్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## గాంధీ పేరు మార్పుపై కాంగ్రెస్ నిరసనలు అర్థరహితం

- **బీజేపీ నేత రాజేశ్వరి**

**సికింద్రాబాద్, డిసెంబర్ 21 ( సిద్దిపేట పవర్ ):**

ఉపాధి హామీ పథకం పేరు మార్పును రాజకీయంగా మలిచి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరసనలు అర్థరహితమని బీజేపీ ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి అన్నారు. ఆమె ఆదివారం సికింద్రాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ.. పథకం పేరు మారిందని గాంధీని అవమానించారంటూ చేస్తున్న ఆరోపణలు సిగ్గుచేటన్నారు.ఉపాధి హామీ పథకంలో కేంద్రం రాష్ట్రాలపై అదనపు భారం మోపలేదని, కూలీల పని దినాలు 100 నుంచి 125కు, వేతనాలు పెంచినట్లు తెలిపారు. నకిలీ జాబ్ కార్డులు, హాజరు మోసాలు అరికట్టేందుకే డిజిటలైజేషన్, ఆధార్ సీడింగ్, డీబీటీ, సోషల్ ఆడిట్‌లు అమలు చేస్తున్నామని, అయినా కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు.

